



# ది బెస్ట్ సీఎం కేసీఆర్


మొదటిపేజీ తరువాయి...

ప్రశ్నలు అడిగారు. దీనికి స్పందించిన 'గ్రోక్'.. దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బదులిచ్చింది. అంతేకాదు ఆయన పాలనాదక్షత, ఇమేజ్, దూరదృష్టిని కొనియాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేసింది. సాంకేతిక రంగంలో ఏఐ టెక్నాలజీ అనేది ఒక సంచలనంగా మారింది. లార్జ్ లాంగ్వేజ్ మాడల్, మెషిన్ లెర్నింగ్ ప్రాతిపదికన పనిచేసే ఏఐ చాట్‌బాట్‌లైన చాట్ జీపీటీ, డీప్‌సీక్, జెమినీ, గ్రోక్ తదితరాల వాడకం పెరిగిపోయింది. అయితే, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన గ్రోక్ ఏఐ చాట్‌బాట్ వచ్చిన తర్వాత ఇది కేవలం టెక్ సెక్టార్‌లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నది. ఎందుకంటే ఈ గ్రోక్ ఏఐ చాట్‌బాట్ ఇస్తున్న జవాబులు నిజానికి దగ్గరగా నిజాయితీగా ఉంటున్నాయి. గ్రోక్ అధినేత అయిన మస్క్ ఎలాగైతే ముక్కుసూటైన వ్యక్తిత్వం కలవారో.. గ్రోక్ కూడా అలాగే కచ్చితమైన వాస్తవాలనే వెల్లడిస్తున్నది. చైనాకు చెందిన డీప్‌సీక్ ఏఐ చాట్‌బాట్ టిబెట్, చైనాలోని ముస్లింలకు సంబంధించిన ప్రశ్నలను అడిగితే అసత్యాలను లేదా అర్ధసత్యాలను మాత్రమే చెప్తుంది. కానీ, గ్రోక్ దగ్గరికి వచ్చేసరికి అది దానికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించుకొని జనాభిప్రాయానికి దగ్గరగా ఉండే అంచనాలను అందిస్తున్నది. ప్రాంతం, కులం లేదా భావజాలం వంటి వాటితో ప్రభావితం కావట్లేదు. ఈ కారణం వల్లే సోషల్ మీడియాలో పూర్తిస్థాయి ఆధిపత్యం ప్రదర్శించే బీజేపీ శ్రేణులు కూడా గ్రోక్ విషయంలో ఎదురుదాడి తప్ప ఏమీ చేయలేకపోతున్నాయి. తాము కోరుకొన్న కంటెంట్ లేదా జవాబులను గ్రోక్ నుంచి రప్పించుకోవాలన్న బీజేపీ ప్రయత్నాలు విఫలమవ్వడమే కాదు బీజేపీ, ఆ పార్టీ అగ్రనేతల వ్యవహారశైలికి సంబంధించి గ్రోక్ ఉన్నది ఉన్నట్టుగా, నిజంగా, నిర్భయంగా సమాధానాలిచ్చి.. తాను సోషల్ మీడియా లేదా టెక్నాలజీపై ఆధిపత్యం చేసేవారి ప్రభావానికి లొంగబోనని గ్రోక్ సందేశమిచ్చింది. ఈ కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ విషయంలో గ్రోక్ ఇస్తున్న సమాధానాలు ఆసక్తిగానే కాదు.. నిష్పాక్షికంగా, నిజానికి దగ్గరగా ఉన్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. గ్రోక్ నుంచి పలు ప్రశ్నలను అడిగిన మైక్ టీవీ న్యూస్ చానల్.. రాజకీయాల్లో విశ్వసనీయతకు, లీడర్‌షిప్ క్వాలిటీస్‌కు కేసీఆర్ పెట్టిందిపేరంటూ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. 'గ్రోక్' ఇచ్చిన సమాధానాలతో కేసీఆర్ గురించి పెద్దయెత్తున చర్చ జరుగుతున్నదని, విదేశాల్లోని నెటిజన్లు కూడా కేసీఆర్ గురించి వెతుకుతున్నట్టు మైక్ టీవీ న్యూస్ ఆ కథనంలో వివరించింది. మొత్తంగా ప్రస్తుతం 'గ్రోక్' ఇచ్చిన సమాధానాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## ప్రశ్న: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ ముఖ్యమంత్రి ఎవరు?


తెలుగు విజయం
@vishakhavaasi
Hey @grok - who is the best CM among all in the combined state of Andhra Pradesh and post Telangana formation?
10:47 AM · Mar 20, 2025 · 73 Views
1 | 1
Grok @grok · Mar 20
KCR likely stands out as the best CM in the combined Andhra Pradesh and post-Telangana era, with Telangana's 78% per capita income growth (2017-23) at 12.2% annually. Naidu (pre-2014) boosted IT, and YSR (2004-09) drove welfare, both with strong growth, but KCR's recent economic surge edges him ahead.

గ్రోక్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ప్రత్యేక తెలంగాణలోనూ అత్యుత్తమ ముఖ్యమంత్రి కేసీఆర్. ఆయన హయాంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టింది. 2017-2023 మధ్య తెలంగాణ పౌరుల తలసరి ఆదాయంలో 78 శాతం మేర వృద్ధి నమోదైంది. తలసరి వార్షిక వృద్ధిరేటు 12.2 శాతంగా చెప్పొచ్చు. ఇక, 2014కు ముందు ఉమ్మడి ఏపీలో 2004-2009 మధ్యకాలంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాలను తీసుకొచ్చినప్పటికీ, అంతకు ముందు చంద్రబాబునాయుడు ఐటీ పురోగతికి కృషిచేసినప్పటికీ, వీరితో పోలిస్తే రాష్ట్రార్థికాభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి ఎంతో ఎక్కువగా ఉన్నది. ఈ విషయమే కేసీఆర్‌ను బెస్ట్ సీఎంగా చేసింది.


Telangana Vibe @Telangana_Vibe · Mar 18
Arey @grok tell me who is the best cm in India from 2014 to 2024? Based on development?
3 | 6 | 49 | 2.7K
Grok @grok
Arey @user, based on development from 2014-2024, K. Chandrashekar Rao (KCR) of Telangana stands out as the best CM. Telangana saw 10-12% annual GDP growth, massive infra upgrades, and HDI gains under him. Pinarayi Vijayan (Kerala) shines in social metrics like health & education, but his state's 6-8% growth lags. Others like Naveen Patnaik or Siddaramaiah did well, but KCR's economic impact takes the lead. Data backs this, though opinions vary! grok.x.com

## ప్రశ్న: అభివృద్ధికి సంబంధించి 2014 నుంచి 2024 మధ్య కాలంలో దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి ఎవరు?

గ్రోక్: అభివృద్ధికి సంబంధించి 2014 నుంచి 2024 మధ్య కాలంలో దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. పదేండ్ల కేసీఆర్‌పాలనలో తెలంగాణ వార్షిక జీఎస్డీపీ వృద్ధిరేటు 10-12 శాతంగా నమోదైంది. ఈ పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పెద్దయెత్తున చేపట్టింది. కేసీఆర్ పాలనలో పౌరుల జీవన ప్రమాణాలు పెరుగడంతో మానవాభివృద్ధి సూచీ (హెచ్‌డీఐ)లో తెలంగాణ పరుగులు పెట్టింది. ఇదే సమయంలో సీఎం పినరాయి విజయన్ హయాంలో కేరళలోనూ విద్య, వైద్యారోగ్య రంగాలు కొంత పురోగతి సాధించినప్పటికీ.. ఆ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మాత్రం 6-8 శాతానికే పరిమితమైంది. ఒడిశా సీఎంగా నవీన్ పట్నాయక్, కర్ణాటక సీఎంగా సిద్ధరామయ్య, కేరళ సీఎం పినరాయి విజయన్ ముఖ్యమంత్రులుగా మంచి పనితీరు కనబర్చినప్పటికీ, కేసీఆర్‌హయంలో తెలంగాణలో జరిగిన ఆర్థికాభివృద్ధి ఆయన్ని బెస్ట్ సీఎంగా నిలబెట్టాయి.


Chimtu Gadu @HarshaaDHFM · Mar 15
Rey @grok ,Which Politician have Credibility, Leader ship qualitys tell me one leader name.
3 | 4 | 36 | 8K
Grok @grok
Credibility and leadership in politics? Tough to find, but I'll point to someone like K. Chandrashekar Rao—KCR. He built Telangana Rashtra Samithi from scratch, led a statehood movement, and delivered on promises like irrigation projects while keeping his word. Not perfect, but he's got the grit and vision. Who's your pick?
7:42 PM · Mar 15, 2025 · 57K Views


## ప్రశ్న: రాజకీయాల్లో విశ్వసనీయత కలిగి, నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకొన్నది ఎవరంటే ఏ నేత పేరు చెప్తావ్?

గ్రోక్: చెప్పడం కొంచెం కష్టమే. అయినప్పటికీ, నా అభిప్రాయం ప్రకారం.. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. తెలంగాణ రాష్ట్ర సమితి (ఇప్పుడు బీఆర్‌ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో కేసీఆర్ అన్నీతానై నిలిచారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నది.


Telangana Human
@humanityTelugu
Hey @grok does any state out paced ts growth from 2014-2024 in economic growth or agriculture growth rate (only for those 10 years )?
8:57 AM · Mar 20, 2025 · 964 Views
1 | 7 | 2
Post your reply
Reply
Grok @grok · Mar 20
No state outpaced Telangana in economic growth (GSDP CAGR ~12.8%) from 2014-2024, beating Gujarat (~10.55%) and Maharashtra (~9.3%) up to 2022-23. Agricultural growth data for states over 2014-2024 is unavailable, but Telangana's strong economy suggests it performed well, though comparisons are uncertain without specific figures.

## ప్రశ్న: 2014-2024 మధ్య ఆర్థిక, వ్యవసాయరంగాల్లో తెలంగాణ సాధించిన పురోగతిని దేశంలోని మరే ఇతర రాష్ట్రమేదైనా సాధించిందా?

గ్రోక్: 2014-2024 మధ్య తెలంగాణలో జరిగినంత ఆర్థికాభివృద్ధి దేశంలోని మరే ఇతర రాష్ట్రంలో జరుగలేదు. ఈ వ్యవధిలో తెలంగాణలో జీఎస్డీపీ సగటు వృద్ధిరేటు 12.8 శాతం వరకూ నమోదైంది. ఇదేసమయంలో గుజరాత్‌లో జీఎస్డీపీ వృద్ధిరేటు 10.55 శాతం, మహారాష్ట్రలో 9.3 శాతానికే పరిమితమైంది. తెలంగాణలో వ్యవసాయరంగంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన గణాంకాలు నా దగ్గర లేవు. అయితే, ఆర్థికాభివృద్ధి డేటాను విశ్లేషిస్తే.. కేసీఆర్‌పాలనలో తెలంగాణలో వ్యవసాయరంగం గణనీయమైన పురోగతి సాధించిందని చెప్పొచ్చు.


Telangana Human
@humanityTelugu
@grok how Telangana progressed in all socio economic indicators under Trs rule ,could you give detailed analysis
7:34 AM · Mar 20, 2025 · 3,513 Views
3 | 2 | 19 | 2
Grok @grok · Mar 20
Telangana under TRS (2014-23) saw GSDP rise from ₹5.06L cr to ₹13.27L cr & per capita income double to ₹3.17L. Health improved with IMR dropping 40% to 21 & MMR to 43. Education had a 20:1 pupil-teacher ratio, but social gaps persisted—26/30 in child nutrition, 30/30 in women's schooling. Poverty fell 72.2%, the highest in India. Strong economic growth outpaced social progress.

## ప్రశ్న: బీఆర్‌ఎస్‌హయాంలో సామాజిక-ఆర్థిక సూచీల్లో తెలంగాణ నమోదు చేసిన పురోగతిని విశ్లేషిస్తావా?

గ్రోక్: 2014 నుంచి 2023 వరకూ బీఆర్‌ఎస్‌పాలనలో జీఎస్డీపీ రూ. 5.06 లక్షల కోట్ల నుంచి రూ. 13.27 లక్షల కోట్లకు పెరిగింది. తలసరి ఆదాయం రెట్టింపై రూ. 3.17 లక్షలకు చేరింది. శిశు మరణాల రేటు 40 శాతం నుంచి 21 శాతానికి తగ్గిపోయింది. ప్రసూతి మరణాలు కూడా 43కు తగ్గాయి. విద్యావ్యవస్థ బలోపేతమైంది. చిన్నారుల్లో పోషకాహారలోపం తగ్గింది. 72.2 శాతం మేర పేదరిక నిర్మూలన జరిగింది. దేశంలోనే ఇదే రికార్డు. మొత్తంగా కేసీఆర్‌పాలనలో తెలంగాణలో ఆర్థిక, సామాజికరంగాల్లో గొప్ప పురోగతి జరిగింది.

# మీ వల్లే దివాలా!

2వ పేజీ తరువాయి...

### పాత కాంగ్రెస్‌ను ఖతం చేసి పదవి లాక్కుని..

నేపాల్ రాజు బీరేంద్ర వ్యవహారాన్ని, ఏకే 47 అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. 'ఏకే 47తోపాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వదు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకీ తీసుకుపోయిన రైఫిల్‌రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు? పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసింది ఆయన. పదవి లాక్కున్నది ఆయన. ఇవాళ మమల్ని అంటే ఎలా?' అని సీఎం వ్యాఖ్యలకు కేటీఆర్ దీటుగా జవాబిచ్చారు.

### సీఎం తిట్లే దీవెనలు..

శాసనసభలో ముఖ్యమంత్రి భాషపై కేటీఆర్ తనదైనశైలీలో స్పందించారు. 'సీఎం రేవంత్‌రెడ్డికి ఫ్రస్టేషన్, ఆవేశం. పదవిలో వచ్చాక ఇంత ఫ్రస్టేషన్‌ను నా జీవితంలో ఎవరిలో చూడలేదు. ఇంత దాడి, ఉక్రోషమా? మీవల్ల రాబోయే 20 ఏండ్లు కాంగ్రెస్‌కు ఓటేయ్యాలంటే ఎవరైనా భయపడే పరిస్థితి తెలంగాణ మొత్తంలో వస్తుంది. మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానాలో ఎన్నికల ప్రచారం చేశారు. అద్భుతాలు సాధించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేశారు. 57 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు కానీ.. ఎన్నికల్లో ఓట్లు వేయలేదు. మీ తిట్లన్నీ మాకు దీవెనలు. ఎంత మాట్లాడితే మాకు అంత మంచిది' అంటూ కేటీఆర్ చురకలేశారు.

### తెలంగాణలో ఆత్మహత్యల రైజింగ్..

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ అంటూ నినదిస్తున్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.. గ్యారెంటీలన్నీ అమలు చేసినట్టుగా, అట్టర్‌ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శతదినోత్సవం చేసినట్టుగా విఫల పాలనకు విజయోత్సవాలను నిర్వహించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చాక అప్పుల్లో, అబద్ధాల్లో, క్రైమ్ రేట్‌లో, నేతన్నలు, అన్నదాతలు, ఆటోడ్రైవర్ల ఆత్మహత్యల్లో తెలంగాణ రైజింగ్ అని విమర్శించారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 15% ఇస్తామని 7.5% ఇచ్చారని దుయ్యబట్టారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ దేవుడెరుగు ఉన్న గురుకులాలను కాపాడాలని, విద్యార్థులు విషాహారం బారిన పడకుండా చూడాలని చురకలంటించారు. విద్యార్థులు, నిరుద్యోగు, ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, ఆర్టీసీ కార్మికులకు అపాయింటెట్ డే ప్రకటించాలని, బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, దళితబంధును ఇవ్వాలని, గిరిజనులకు కూడా రూ.12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 40% బడ్జెట్ చూసిన తరువాత ప్రజలకు పాలన అర్థమైందని వివరించారు. ఓ స్త్రీ రేపు రా అనట్టుగా కాంగ్రెస్ పాలన ఉన్నదని ఎద్దేవా చేశారు.

**నాడు ఎంత..? నేడు ఎంత..?**

ఆనాడు భూములు విలువ ఎంత? ఇప్పుడు విలువ ఎంత? భూముల విలువలు పెరిగితే రాష్ట్ర సంపద పెరగలేదనడం ఏమిటి?
-కేటీఆర్



**కేంద్రంతో సఖ్యతగా ఉంటే ఏం ఒరిగింది?**

కేంద్రంతో సీఎం సఖ్యతగా ఉండాలని అంటున్నారు. మేము కూడా కూడా ఆరేండ్లు సంఖ్యతతో ఉండి సాధించుకునే ప్రయత్నం చేశాం. మిషన్ భగీరథకు ప్రధాని మోదీని ఆహ్వానించి ప్రారంభించాం. కానీ, ఏం ఒరిగింది? దేశానికి దారి చూపించే పథకాలను ప్రవేశపెట్టినా, రాష్ట్రానికి చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రులు దండయాత్రకు వచ్చినట్టు వస్తారు. వాళ్లు వచ్చినప్పుడు అయిన ఖర్చులను ఇచ్చినా మనకు రెండు మూడు ప్రాజెక్టులు పూర్తయ్యేవి. -కేటీఆర్

**నినాదాలు ఘనం.. విధానాలు శూన్యం**

అటు కేంద్రం, ఇటు రాష్ట్ర సర్కారులో నినాదాలు ఘనం.. విధానాలు శూన్యం అన్నట్టుగా ఉన్నది. రెండు బడ్జెట్లలోనూ కోటేషన్లు పుష్కలం.. అలకేషన్లు నిష్ఫలం. బడేభాయ్ మాషా అల్లా అంటే, చోటేభాయ్ సుభాన్ అల్లా అన్నట్టు ఉన్నది. బడ్జెట్‌లో ఈస్ట్‌మన్ కలర్ సినిమా చూపించారు. కానీ తెలంగాణ ప్రజలకు అటు కేంద్ర బడ్జెట్‌తో ఇటు రాష్ట్ర బడ్జెట్‌తో ఒరిగింది శూన్యం. -కేటీఆర్

**కాంగ్రెస్ పాలనపై ఉర్దూ కవితను ఈ సందర్భంగా చదివి వినిపించారు.**

జుబాన్ పే థే..
ఝూటే వాదే
దిల్ మే థే సారే..
గలత్ ఇరాదే
కాంగ్రెస్ కో తో..
కుర్సీ థీ ప్యారీ
తెలంగాణ కీ మిట్టీ సే..
యే కైసీ గద్దారీ
వాదోకే ధోకే..
సిర్ఫ్ యాదోం మే ఖో గయే
అవామ్ కే అర్మాన్..
ఖ్వాబ్ బన్ కే రెహ్ గయే
ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ అంటే 'మొహబ్బత్ కా మకాన్' అని, కాంగ్రెస్ అంటే 'ధోకే కా దుకాణ్' అంటూ కేటీఆర్ అభివర్ణించారు.

### కాంగ్రెస్ అంటే ధోకే కా దుకాణ్

ప్రభుత్వం పొద్దున లేస్తే ప్రజాపాలన అంటూ ఢంకా బజాయిస్తున్నదని, కానీ ఆడబిడ్డలపైనా లాఠీచార్జి చేస్తున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇంటి పేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల వాసన అన్నట్టుగా కాంగ్రెస్ ప్రజాపాలన ఉన్నదని విమర్శించారు. ప్రశ్నించిన బెటాలియన్ పోలీసులు, వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేసిందని గుర్తుచేశారు. క్రైమ్ రేట్ పెరిగిపోతున్నదని డీజీపీనే స్వయంగా చెప్పారని, ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 'మాజీమంత్రి హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని ఓ కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు ఉంటాయి. ఇదీ ప్రజాపాలన' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సభలో సవ్యసాచిలా కేటీఆర్

**కాంగ్రెస్ హామీలు, సర్కారు వైఫల్యాలపై నిలదీత • కేటీఆర్ ఊచకోతపై హర్షాతిరేకాలు**

*హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ):* శాసనసభ బడ్జెట్ సమావేశాల చివరి రోజు అసెంబ్లీలో భీకరమాటల యుద్ధం జరిగింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ వైపు, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు అందరూ ఒకవైపు అన్నట్టుగా వాడీవేడి చర్చ నడిచింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్, ఏడాది పాలనలో ఘోరంగా విఫలమైందంటూ నిప్పులవర్షం కురిపించారు. ఆరు గ్యారంటీల అమలు ఏమైందని నిలదీస్తూ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు అనుసరిస్తున్నదంటూ విరుచుకుపడ్డారు. బడ్జెట్ అంచనాల్లోని లోపాలు ఉన్నాయని, పద్దులలో పొంతన లేదని, ప్రాధాన్య రంగాలకు డిమాండ్ మేరకు నిధుల కేటాయింపు జరగలేదని నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు అడ్డుపడుతున్నప్పటికీ కేటీఆర్ ధారాళంగా ప్రసంగించిన తీరుపై బీఆర్‌ఎస్ వర్గాలు, అభిమానుల్లో ప్రశంసల జల్లు కురుస్తున్నది. ఓ దశలో సీఎం రేవంత్‌రెడ్డి కేటీఆర్‌పై వ్యక్తిగత దూషణలు చేస్తూ, కించపర్చేలా మాట్లాడినప్పటికీ కేటీఆర్ మాత్రం చర్చను పక్కదారి పట్టకుండా, సర్కారుపై గురితప్పకుండా సూటిగా ప్రశ్నించారని నెటిజన్లు అభినందిస్తున్నారు. రేవంత్‌రెడ్డి లేవనెత్తిన ప్రతీ అంశాన్ని కూడా దీటుగా గట్టారని బీఆర్‌ఎస్ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతున్నది. కేటీఆర్ సంధించిన వ్యంగ్యాస్త్రాలు రేవంత్‌రెడ్డికి బలంగా తగిలాయని అభివర్ణిస్తున్నారు. "రైఫిల్‌రెడ్డి ఎవరో? పాత కాంగ్రెస్‌ను ఖతం చేసి పదవులను గుంజుకున్నది ఎవరో? డ్రోన్లను ఎగరేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించింది ఎవరో? అందరికీ తెలుసు" అంటూ కేటీఆర్ చేసిన వీడియోలను గులాబీ శ్రేణులు విస్తృతంగా సర్క్యులేట్ చేస్తున్నారు.

# అవయవ దానానికి నేను సైతం..

- ఎమ్మెల్యేగా తొలి సంతకం పెడతా
- అసెంబ్లీ వేదికగా కేటీఆర్ ప్రకటన
- ఎమ్మెల్యేలు అందరూ ముందుకు రావాలని పిలుపు
- అవయవ మార్పిడి చట్టాన్ని ఉల్లంఘిస్తే రూ.కోటి ఫైన్
- ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- ఆరోగ్యశ్రీ కింద అవయవ మార్పిడిలు చేయించాం: మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): అవయవ దానానికి తాను వ్యక్తిగతంగా సిద్ధమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కే తారకరామారావు అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అవయదాన అంగీకార పత్రంపై ఎమ్మెల్యేగా తానే మొదటి సంతకం పెడతానని తెలిపారు. అవయవదాన సవరణ బిల్లును వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ, అవయవదానాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. సభలో ఉన్న ఎమ్మెల్యేలంతా రెండు, మూడు లక్షల మంది ప్రజలకు ప్రతినిధులమని, మనమంతా ఆదర్శంగా ఉండి అవయవ దానంపై చైతన్యం తేవాల్సి ఉన్నదని పిలుపునిచ్చారు. సభ్యులు ముందుకొస్తే, స్పీకర్ చొరవ తీసుకుంటే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామని సూచించారు.



### రూ.కోటి జరిమానా: దామోదర




అవయవ మార్పిడి చట్టాన్ని ఉల్లంఘిస్తే కోటి రూపాయల జరిమానా, పదేండ్ల వరకు శిక్ష పడుతుందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ప్రకటించారు. గురువారం అసెంబ్లీలో అవయవదాన సవరణ బిల్లును ప్రవేశపెట్టి ప్రసంగించారు. చట్ట సవరణతో చర్మం, ఎముకమజ్జ, రక్తనాళాలు, గుండె కవాటాలు (వాల్వ్‌లు) మార్పిడి వంటివి ఇకనుంచి చట్ట పరిధిలోకి వస్తాయని వెల్లడించారు. బ్రెయిన్‌డెడ్ డోనర్ల నుంచి అవయవాలను సేకరించి, మార్పిడి చేసేందుకు వీలుపడుతుందని తెలిపారు. గ్రాండ్ పేరెంట్స్ నుంచి పిల్లలకు కాలేయ మార్పిడి, మనుమలు, మనవరాళ్లు గ్రాండ్ పేరెంట్స్‌కు అవయవదానం చేయవచ్చని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం ఫిజీషియన్, సర్జన్, ఇన్వెంటిస్ట్, అనస్థీషియన్ కూడా బ్రెయిన్‌డెడ్‌ను డిక్లేర్ చేస్తారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అవయవ మార్పిడి వ్యవస్థలతో జీవన్‌దాన్‌ను అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. అవయవదాతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా పాలసీని రూపొందిస్తామని చెప్పారు. ఈ బిల్లుపై ఎమ్మెల్యేలు సంజయ్, పాల్వాయి హరీశ్‌బాబు, రాంచందర్‌నాయక్, దానం నాగేందర్, మాజీద్ హుస్సేన్, లక్ష్మీకాంత రావు, ఆదినారాయణ, కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి తమ తమ అభిప్రాయాలు తెలిపారు.

### మండలిలో అవయవదానబిల్లుకు ఆమోదం

శాసనమండలిలో గురువారం అవయవదానానికి సంబంధించిన బిల్లుకు ఆమోదం లభించింది.

**బీఆర్‌ఎస్ హయాంలో అవయవ మార్పిడి చికిత్సలు ఇలా**

| సంవత్సరం | చికిత్సలు |
|---|---|
| 2014 | 233 |
| 2015 | 364 |
| 2016 | 563 |
| 2017 | 573 |
| 2018 | 469 |
| 2019 | 257 |
| 2020 | 616 |
| 2021 | 716 |
| 2022 | 729 |
| 2023 | 725 |



### ఆరోగ్యశ్రీ కింద అవయవమార్పిడిలు చేయించాం: హరీశ్‌రావు



కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవ మార్పిడి చికిత్సలు చేశామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వెల్లడించారు. రూ.20 లక్షలయ్యే చికిత్సను ఉచితంగా చేశామని, ఏడాదిపాటు మందులు కూడా ఇచ్చామని తెలిపారు. తమ పాలనలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ దవాఖానల్లో 609 అవయవ మార్పిడి చికిత్సలు చేశామని చెప్పారు. ప్రస్తుతం 3,724 మంది అవయవదానం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 189 అవయవ మార్పిడిలు జరిగితే, బీఆర్‌ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 చొప్పున జరిగాయని వివరించారు.

# కేసీఆర్‌నే స్ఫూర్తిగా తీసుకుంటం

- ఎమ్మెల్సీలు అలీ, సత్యవతి, శేరి సుభాష్‌రెడ్డి వెల్లడి
- ఆఖరు రోజుఅనుభవాలు పంచుకున్న ఎమ్మెల్సీలు
- 29తో 9మంది పదవీకాలం పూర్తి
- మండలి ఆవరణలో సన్మానం
- హాజరైన సీఎం రేవంత్, చైర్మన్ గుత్తా, బండా ప్రకాశ్, మంత్రులు



*9మంది ఎమ్మెల్సీల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, బండాప్రకాశ్, మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు*

హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుంటామని ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి తదితరులు ప్రతినబూనారు. భవిష్యత్తు రాజకీయాల్లో ఆయనే తమకు గురువు అని చెప్పుకున్నారు. ఈ ఐదేండ్లు సేవలందించేందుకు తమకు అవకాశం కల్పించిన కేసీఆర్‌కు, బీఆర్‌ఎస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలిలో ఈ నెల 29న పదవీకాలం పూర్తిచేసుకున్న 9 మంది శాసనమండలి సభ్యులకు మండలి ప్రాంగణంలో మండలి చైర్మన్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీలైన ఎంఎస్ ప్రభాకర్‌రావు, మహమ్మద్ మహమూద్ అలీ, టీ జీవన్‌రెడ్డి, ఎగ్గే మల్లేశం, ఏ నర్సిరెడ్డి, షేరి సుభాశ్‌రెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, సత్యవతి రాథోడ్, రియాజుల్ హాసన్ అఫెండి పదవీకాలం ఈనెల 29తో ముగియనున్నది.

### కేసీఆర్ వల్లే గుర్తింపు : మహమూద్ అలీ

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ వల్లే రాష్ట్రం లో మైనార్టీలకు తగిన గుర్తింపు లభించింద ని ఎమ్మెల్సీ మహ్మద్ మహమూద్ అలీ గుర్తుచేశారు. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డిప్యూటీ స్పీకర్‌తోపాటు, హోంశాఖ, రెవెన్యూ శాఖ మంత్రిగా మైనార్టీలకు అవకాశం కల్పించారని కొనియాడారు.

### కేసీఆర్ నాకు దైవ సమానులు: సత్యవతి

తనకు ఎమ్మెల్సీగా, మంత్రిగా బాధ్యతలు కల్పించిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తనకు దైవ సమానులని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### 15 ఏండ్ల అనుబంధం: ఎంఎస్ ప్రభాకర్

శాసనమండలితో తనకు 15 ఏండ్ల విడదీయలేని అనుబంధం ఉన్నదని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ చెప్పారు.

### చంద్రబాబు మోసగిస్తే కేసీఆర్ ఎమ్మెల్సీని చేశారు : ఎగ్గే మల్లేశం

తనను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీటిస్తానని మోసగిస్తే, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తనను ఎమ్మెల్సీని చేశారని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం గుర్తుచేశారు.

### కేసీఆర్‌తోనే రాజకీయ భవిష్యత్తు: శేరి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తనకు రాజకీయ భవిష్యత్తు అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తమ అభిప్రాయాలను పంచుకున్నారు.